

RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్

వార్తా పత్రిక

విలేకరులు కావలెను

తెలుగు భాషపై పట్టు స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన ఉత్సాహవంతులైన

యువతి యువకులకు జర్నలిస్టుగా పనిచేసేందుకు సదావకాశం

న్యూస్ వార్ దిన పత్రిక

నూతన ఒరవడి ప్రత్యేక కథనాలతో మీ ముందుకు వస్తున్న న్యూస్‌వార్ దిన పత్రికలో

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,నియోజకవర్గాలు, మండల కేంద్రాలల్లో

వార్తాసేకరణకు విలేకరులు కావలెను ఆసక్తి కలవారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించండి.

94409 91979

నల్లగొండ | epaper.news war.com | బుధవారం 22, ఏప్రిల్ 2026 | సంపుటి :16 సంచిక :31 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00

## మమతకు గుడ్‌బై చెప్పే సమయం

# వచ్చేసింది: అమిత్‌షా





పశ్చిమబెంగాల్‌లో ప్రభుత్వాన్ని బీజేపీ ఏర్పాటు చేయనుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి ఉద్వాసన చెప్పే సమయం ఆసన్నమైందని చెప్పారు. కుర్సెయోంగ్‌లో మంగళవారం నాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, డార్జిలిం గ్‌లో గూర్ఖా కమ్యూనిటీ చిరకాల సమస్యలకు సత్వర పరిష్కారం కల్పిస్తామని హామీ ఇచ్చారు.'బీజేపీ ప్రభుత్వం అధికారం లో వచ్చిన 6 నెలల్లోనే గూర్ఖాల సమస్యలకు సంతృప్తికరమైన పరిష్కారాన్ని అందిస్తాం. గత టీఎంసీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు గూర్ఖాల ఆందోళనలను పట్టించుకో వడంలో విఫలమ య్యాయి' అని అమిత్‌షా అన్నారు.

వార్త 2లో



## ఇరాన్‌తో చర్చలకు రమ్మంటే వస్తా: డొనాల్డ్ ట్రంప్

పశ్చిమాసియాలోని ఉద్రిక్తతల నేపథ్యంలో ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇరాన్ నాయకత్వంతో నేరుగా సంప్రదింపులు జరిపేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచనప్రాయంగా పేర్కొన్నారు.'వారు కలవాలనుకుంటే.. మా దగ్గర చాలా మంది సమర్థులైన వ్యక్తులు ఉన్నారు.

వార్త 2లో




## తెలంగాణ ఐఏఎస్‌పై అవినీతి ఆరోపణలు.. కేంద్రానికి ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు

తెలంగాణ ఐఏఎస్ అధికారి రజత్ కుమార్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలకు సంబంధించి ఢిల్లీ హైకోర్టులో కీలక విచారణ జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఐఏఎస్ అధికారిపై వచ్చిన ఫిర్యాదును మూడు నెలల్లోగా తేల్చాలని కేంద్రాన్ని ఆదేశించింది.

2



## కల్వకుంట్ల కుటుంబం మాత్రమే వేల కోట్లు కూడ బెట్టుకుంది: కడియం

సకల జనుల పోరాటం, ఎందరో ఆత్మబలిదానాల వల్లే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. వచ్చిన తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం పాలైందని విమర్శిం చారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని అడ్డుపెట్టుకుని కల్వకుంట్ల కుటుంబం మాత్రమే వేల కోట్ల ఆస్తులను కూడబెట్టుకుందని ఆరోపించారు.

2

## ఆర్టీసీ కార్మికుల సమస్యల

# పరిష్కారానికి కమిటీ ఏర్పాటు

తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారంపై తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం నిర్ణయాలు తీసు కునే అంశంలో కొంత జాప్యం జరగవచ్చని తెలిపారు. ఆర్టీసీ కార్మికులు లేవనెత్తిన అన్ని అంశాలను పరిశీలించడానికి నలుగురు అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేసిందని ప్రస్తావించారు. ఆర్టీసీ ప్రతినిధులంతా ఆ కమిటీకి కార్మికుల సమస్యలు విన్నవిస్తే ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తాను అధికారుల దగ్గర చర్చించి సమస్యలు పరిష్కరి స్తామని చెప్పుకొచ్చారు.

2



## ఎమ్మెల్యేల మీద రేవంత్‌కు

# నమ్మకం లేదు: జీవన్ రెడ్డి

**జగిత్యాల:** బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రానికి రేవంత్ రెడ్డి శనిలా మారారని జీవన్ రెడ్డి ఆరోపించారు. ఆయన ఇంకా రెండేళ్లు ముఖ్యమంత్రిగా కొనసాగుతారో లేదో అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీలో ఏ క్షణమైనా మార్పులు జరగవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.అంతేకాకుండా రేవంత్ రెడ్డి బీజేపీతో ములాఖత్ అయ్యారని, కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై ఆయనకు నమ్మకం లేదని జీవన్ రెడ్డి విమర్శించారు. సొంత కుంపటి పెట్టుకోవాలనే ఆలోచనలో రేవంత్ ఉన్నారని ఆయన ఆరోపించారు. తన రాజకీయ ప్రయాణంపై స్పందిస్తూ, తన సమర్థత వల్లే తాను అన్ని సార్లు అవకాశాలు పొందానని జీవన్ రెడ్డి అన్నారు. తాను ఎవరినీ తొక్కుకుంటూ రాజకీయాల్లోకి రాలేదని స్పష్టం చేశారు.





2

## కాళేశ్వరంపై సీబీఐతో విచారణ చేయించు.. బండి సంజయ్‌కు ఎంపీ చామల సవాల్

కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌కు కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలది రాహుకేతు గ్రహమని బండి సంజయ్ అంటు న్నారని.. అసలు బండి సంజయ్ ఏ గ్రహమో చెప్పాలని ఎద్దేవా చేశారు. అసలు నవగ్రహాల్లో ఆయన ఉన్నారా...? అని ప్రశ్నించారు. ఈరోజు హైదరా బాద్ వేదికగా మీడియాతో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడా రు. బండి సంజయ్ ప్రెస్‌మీట్లకే పరిమితమయ్యారని విమర్శించారు.

## కాంగ్రెస్‌కు ప్రజలే బలం..

# కార్యకర్తలే ధైర్యం: మంత్రి దామోదర రాజనర్సింహా

2



ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పార్టీ నేతలకు మంత్రి దామోదర రాజనర్సింహ(ఋఎశీఋతీఋ =ఋయిఋఅఋతీఋంఅఎష్ట్రఋ) పిలుపునిచ్చారు. సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశానికి మంత్రి దామోదర ముఖ్య అతిథిగా హాజరయ్యారు కాంగ్రెస్ కార్యకర్త పదవిని అనుభవించాలని మంత్రి అన్నారు.




2

## కౌంటింగ్ వరకూ స్ట్రాంగ్ రూమ్‌లు తెరవద్దు.. ఈసీ కీలక ఆదేశాలు

కేరళలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల కమిషన్ మంగళవారంనాడు కీలక ఆదేశాలు జారీ చేసింది.

## ఢిల్లీ పర్యటనలో రహస్యం ఏమీ లేదు: హరీష్ రావు

**హైదరాబాద్:** జగిత్యాలలో మాజీ సిఎం కెసిఆర్ సభ జరిగే సమయానికే సిఎం రేవంత్ రెడ్డి కూడా సభ పెట్టారని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. పులిని చూసి నక్క వాలు పెట్టుకున్నట్లు చేశారని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్ లో హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. కెసిఆర్ స్థాయి ఏందో..రేవంత్ రెడ్డి స్థాయి ఏందో ప్రజలకు అర్థమైందని తెలియజేశారు. రేవంత్ రెడ్డి మాత్రం కడుపుమంటతో మాట్లాడారని విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాలపై కెసిఆర్ హుందాగా మాట్లాడారని కొనియాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయం.. దాన్ని ఆపడం రేవంత్ రెడ్డి తరం కాదని, కాంగ్రెస్ పార్టీ మళ్లీ గెలవదని హరీష్ రావు అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేస్తే.. కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు అయినా దక్కుతాయని, తమ ఢిల్లీ పర్యటనపై రేవంత్ రెడ్డి ఇష్టమొచ్చినట్లు మాట్లాడారని మండిపడ్డారు. తమ ఢిల్లీ పర్యటనలో రహస్యం ఏమీ లేదని, కాళేశ్వరం కేసుకు సంబంధించి న్యాయపరమైన అంశాలపై చర్చించేందుకు ఢిల్లీ వెళ్లామని పేర్కొన్నారు. ఢిల్లీ పర్యటనలో రేవంత్ రెడ్డి ముందు రోజు రాత్రి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని కలిశారని, ఆ తర్వాత రోజు ఆర్ఎస్ఎస్ కు చెందిన కేంద్ర మంత్రిని కలిశారని అన్నారు. రెండు రైతు భరోసాలు ఎగ్గొట్టారని హరీష్ రావు మండిపడ్డారు.



# మమతకు గుడ్‌బై చెప్పే సమయం వచ్చేసింది: అమిత్‌షా

కుర్సెయోంగ్: న్యూస్‌వార్ ప్రతినిధి

పశ్చిమబెంగాల్‌లో ప్రభుత్వాన్ని బీజేపీ ఏర్పాటు చేయనుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. ముఖ్యమంత్రి మమతాబెనర్జీకి ఉద్వాసన చెప్పే సమయం ఆసన్నమైందని చెప్పారు. కుర్సెయోంగ్‌లో మంగళ ˇవారం నాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, డార్జిలిం గ్‌లో గూర్ఖా కమ్యూనిటీ చిరకాల సమస్యలకు సత్వర పరిష్కారం కల్పిస్తామని హామీ ఇచ్చారు.'బీజేపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన 6 నెలల్లోనే గూర్ఖాల సమస్యలకు సంతృప్తికరమైన పరిష్కారాన్ని అందిస్తాం. గత టీఎంసీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు గూర్ఖాల ఆందోళనలను పట్టించుకోవడంలో విఫలమయ్యాయి' అని అమిత్‌షా అన్నారు. గూర్ఖాల చరిత్రను అణిచివేసేందుకు మమతా దీదీ ప్రయత్నించారని, గూర్ఖాలకు జరుగుతున్న అన్యాయాలకు ముగింపు పలికే సమయం వచ్చిందని అన్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు, టీఎంసీ మన కొండప్రాంతాలను రక్తంతో పెయింట్ వేశారని, గూర్ఖాలకు జరిగిన అన్యాయాలకు నరేంద్ర మోదీ నాయకత్వంలో తెరపడుతుందని చెప్పారు.'గూర్ఖా సోదరులపై వందలాది తప్పుడు కేసులు పెట్టారు. వాటన్నింటినీ జూలై 31వ తేదీలోగా ఉపసంహరిస్తాం. గూర్ఖా ఉద్యమాన్ని వాళ్లు అణిచివేశారు. మేము ఆ కేసులన్నీ ఉపసంహరిస్తాం. ఇక నిరసనలకు తావులేని విధంగా సమస్యలను పరిష్కరిస్తాం' అని అమిత్‌షా భరోసా ఇచ్చారు.



### జైళ్లకు పంపిస్తాం..

సందేశ్‌ఖాలీ వంటి ఘటనలను అమిత్‌షా ప్రస్తావిస్తూ, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో మహిళలపై నేరాలు పెరిగాయని, బీజేపీ అధికారంలోకి రాగానే ఆ నేరాలకు బాధ్యులైన వారందిరినీ జైళ్లకు పంపిస్తామని అమిత్‌షా చెప్పారు. కుర్సెయోంగ్, కుల్తి, సల్బోని, ఛాందిపూరూర్ తదితర కీలక ప్రాంతాల్లో అమిత్‌షా మంగళవారంనాడు సుడిగాలి ప్రచారం సాగించారు. పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతలుగా జరుగనుండగా, మే4న ఫలితాలు వెలువడతాయి.

## ఇరాన్‌తో చర్చలకు రమ్మంటే వస్తా: డొనాల్డ్ ట్రంప్

హైద్రాబాద్ న్యూస్‌వార్ ప్రతినిధి

పశ్చిమాసియాలోని ఉద్రిక్తతల నేపథ్యంలో ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇరాన్ నాయకత్వంతో నేరుగా సంప్రదింపులు జరిపేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచనప్రాయంగా పేర్కొన్నారు.'వారు కలవాలనుకుంటే.. మా దగ్గర చాలా మంది సమర్థులైన వ్యక్తులు ఉన్నారు. ఒకవేళ వారు నేరుగా నన్నే కలవాలనుకున్నా నాకు అభ్యంతరం లేదు. ఇరాన్ నేతలను కలిసి శాంతి చర్చల గురించి మాట్లాడేందుకు నేను సిద్ధమే' అని ట్రంప్ ప్రకటించారు. నేరుగా కాకపోయినా వర్చువల్‌గా అయినా ట్రంప్ పాల్గొనే అవకాశం ఉన్నట్టు సమాచారం. కాగా, ఇరాన్–అమెరికా మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగించే అవకాశం ఉందని అమెరికా మాజీ సీఐఏ చీఫ్ డేవిడ్ హెచ్ పెట్రియాస్ అభిప్రాయపడ్డారు . కాగా, పాకిస్థాన్ వేదికగా అమెరికా–ఇరాన్ మధ్య రెండో దఫా శాంతి చర్చలు జరుగుతాయా, లేదా అనేది ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తమపై బెదిరింపులకు పాల్పడుతున్న నేపథ్యంలో.. వారితో చర్చలకు అంగీకరించే ప్రసక్తే లేదని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ ఘాలిబఫ్ అన్నారు. తమ నౌకల రవాణాపై దిగ్బంధనం విధించిన ట్రంప్ ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలను దెబ్బ తీశారని అభిప్రాయపడ్డారు.

## తెలంగాణ ఐఏఎస్‌పై అవినీతి ఆరోపణలు.. కేంద్రానికి ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు

న్యూఢిల్లీ న్యూస్‌వార్ ప్రతినిధి

: తెలంగాణ ఐఏఎస్ అధికారి రజత్ కుమార్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలకు సంబంధించి ఢిల్లీ హైకోర్టులో కీలక విచారణ జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఐఏఎస్ అధికారిపై వచ్చిన ఫిర్యాదును మూడు నెలల్లోగా తేల్చాలని కేంద్రాన్ని ఆదేశించింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ కాంట్రాక్టర్ల నిధులతో ఐఏఎస్ అధికారి కుమార్తె వివాహం నిర్వహించారని, అది నిబంధనలకు విరుద్ధమని పేర్కొంటూ కోర్టులో పిటీషన్ దాఖలైంది. ఫైవ్ స్టార్ హోటల్‌లో జరిగిన ఈ వివాహ వేడుకలకు సంబంధించిన ఖర్చులను కాంట్రాక్టర్లే భరించారని పిటీషనర్ ఆరోపించారు. నాలుగేళ్లుగా కేసు విచారణలో ఎలాంటి పురోగతి లేకపోవడంపై ఢిల్లీ హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఈ ఫిర్యాదుపై తార్కిక ముగింపు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అధికారం కేంద్ర ప్రభుత్వం చేతుల్లోనే ఉం దన్న ఢిల్లీ హైకోర్టు.. ఈ ఫిర్యాదుపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది.

## ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారంపై తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకునే అంశంలో కొంత జాప్యం జరగవచ్చని తెలిపారు. ఆర్టీసీ కార్మికులు లేవనెత్తిన అన్ని అంశాలను పరిశీలించడానికి నలుగురు అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేసిందని ప్రస్తావించారు. ఆర్టీసీ ప్రతినిధులంతా ఆ కమిటీకి కార్మికుల సమస్యలు విన్నవిస్తే ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తాను అధికారుల దగ్గర చర్చించి సమస్యలు పరిష్కరి స్తామని చెప్పుకొచ్చారు. ఉద్యోగులుగా మీరు.. ప్రభుత్వంగా తాము కలిసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసే బాధ్యత ఉందని పేర్కొన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల సౌలభ్యం చూడటమే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఎలాంటి భేషజాలకు పోకుండా అధికారుల కమిటీకి ఉద్యోగుల సమస్యలు విన్నవించాలని సూచించారు. ఆయా సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.


### కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు..

మరోవైపు.. టీజీఎస్ ఆర్టీసీకి సంబంధించిన సమస్యలను పరిశీలించడానికి అధికారుల కమిటీ ఏర్పాటు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జీఓఎంఎస్ నంబర్ 66ను విడుదల చేసింది. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) ఉద్యోగుల నుంచి, వారి సేవా నిబంధనలు, సంబంధిత విషయాలపై పలు సమస్యలను లేవనెత్తుతూ ప్రభుత్వానికి వినతులు అందుతున్నాయి. ఈ వినతులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, టీజీఎస్ ఆర్టీసీ ఉద్యోగులు లేవనెత్తిన సమస్యలను పరిశీలించి, తగిన సిఫార్సులను సూచించడానికి ప్రభుత్వం అధికారుల కమిటీని ఏర్పాటు చేసింది.

## కల్వకుంట్ల కుటుంబం మాత్రమే వేల కోట్లు కూడబెట్టుకుంది: కడియం శ్రీహరి

జనగామ, న్యూస్‌వార్ ప్రతినిధి

సకల జనుల పోరాటం, ఎందరో ఆత్మబలిదానాల వల్లే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. వచ్చిన తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం పాలైందని విమర్శిం చారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని అడ్డుపెట్టుకుని కల్వకుంట్ల కుటుంబం మాత్రమే వేల కోట్ల ఆస్తులను కూడబెట్టుకుందని ఆరోపించారు. ఇప్పుడు వాళ్లే నీతులు మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. 'నేను ఎప్పుడూ తప్పుడు పనులు చేయలేదు. నిజాయితీగా, నిక్కచ్చిగా ఉన్నాను కాబట్టి రాజకీయాలలో నిలబడగలిగాను' అని ఎమ్మెల్యే



వెల్లడించారు.అవినీతి, అక్రమాలకు దూరంగా ఉన్నానని.. అందుకే 35 ఏళ్లుగా రాజకీయాలలో కొనసాగుతున్నట్లు ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. గతంలో తప్పుడు పనులు చేసి తలవంపులు తీసుకువచ్చిన వారు చాలా మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నేను ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు నియోజకవర్గ ప్రజలు గర్వపడే విధంగానే నా పని తీరు ఉంటుంది' అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు.

## కాళేశ్వరంపై సీబీఐతో విచారణ చేయించు.. బండి సంజయ్‌కు ఎంపీ చామల సవాల్

హైదరాబాద్, (న్యూస్‌వార్ ప్రతినిధి

కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌కు కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలది రాహుకేతు గ్రహమని బండి సంజయ్ అంటున్నారని.. అసలు బండి సంజయ్ ఏ గ్రహమో చెప్పాలని ఎద్దేవా చేశారు. అసలు నవగ్రహాల్లో ఆయన ఉన్నారా...? అని ప్రశ్నించారు. ఈరోజు (మంగళవారం) హైదరాబాద్ వేదికగా మీడియాతో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. బండి సంజయ్ ప్రెస్‌మీట్లకే పరిమితమయ్యారని విమర్శించారు. తెలంగాణలోని పెండింగ్ సమస్యలను పరిష్కరించాలనే ఆలోచన ఆయనకు ఏమైనా ఉందా...? అని నిలదీశారు. మెట్రో ఫేజ్ 2, ట్రిపుల్ ఆర్, మూసీ ప్రక్షాళన విషయంలో బండి సంజయ్ వైఖరి ఏంటి..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. భువనగిరి లోక్‌సభ పరిధిలో కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చే సభను కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి ఏర్పాటు చేయాలని.. ఈ సభ కోసం పార్టీలకు అతీతంగా ప్రజలను తీసుకువచ్చే బాధ్యత తమదని చెప్పుకొచ్చారు.

### కాళేశ్వరంపై సీబీఐ విచారణ ఎందుకు చేయట్లేదు..

కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశిస్తే 24 గంటల్లో చర్యలు చేపడతామని కిషన్ రెడ్డి అన్నారని.. మరి ఇప్పుడేమి చేస్తున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. 2025 ఆగస్టులో రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు ఇస్తే ఇప్పటి వరకు విచారణ ఎందుకు చేయట్లేదని నిలదీశారు. అనవసరమైన అంశాల్లో కేంద్ర జేబు సంస్థలు సీబీఐ, ఈడీ, ఐటీని దుర్వినియోగం చేస్తున్నారని ధ్వజమెత్తారు. బండి సంజయ్ శాఖ పరిధిలోనే సీబీఐ ఉంది కదా...? అని ప్రస్తావించారు. బండి సంజయ్ ఏ గ్రహమో చెప్పిన తర్వాత.. తెలంగాణకు ఏం చేశారో సమాధానం చెప్పాలని సవాల్ చేశారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం కుప్పకూలిందని అన్నారు. కాళేశ్వరంలో బీఆర్ఎస్ లక్ష కోట్లు దోచుకుందని ఆరోపించారు. కేసీఆర్‌కు కాళేశ్వరం ఏటీఎంగా మారిందని చెప్పిన మోదీ అండ్ కో ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని నిలదీశారు. బీఆర్ఎస్ హయాంలో బండి సంజయ్ ఎంపీగా, కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా ఉన్నారని ప్రస్తావించారు. కాంగ్రెస్‌కి కాళేశ్వరం ఏటీఎంగా మారడానికి అక్కడ ఏముందో బండి సంజయ్ చెప్పాలని ప్రశ్నించారు.

### జీవన్ రెడ్డిని పీసీసీ ప్రెసిడెంట్ చేయాలని అనుకున్నాం..

జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లోకి వెళ్లి ఆలోచన లేని పని చేశారని.. కేసీఆర్ ఆయనకు ఆ పార్టీ జనరల్ సెక్రటరీ పదవి ఇచ్చారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌లో జీవన్ రెడ్డిని పీసీసీ ప్రెసిడెంట్‌గా చేయాలని అనుకున్నామని తెలిపారు. నిన్నటితో జీవన్ రెడ్డి ఎపిసోడ్ అయిపోయిందని విమర్శించారు. కాంగ్రెస్‌లో అలిగినట్లు బీఆర్ఎస్‌లో ఆయన అలిగితే ఎవరు పట్టించుకోరని సెటైర్లు గుప్పించారు. కాంగ్రెస్‌లో అలిగితే టీపీసీసీ ప్రెసిడెంట్, ఏఐసీసీ సెక్రటరీలు జగిత్యాల దాకా వచ్చి ఆయనతో మాట్లాడారని ప్రస్తావించారు. జనరల్ సెక్రటరీ పదవికి కాంగ్రెస్‌లో ఎలాంటి ప్రాముఖ్యం ఉంటుందో జీవన్ రెడ్డికి తెలుసునని చెప్పుకొచ్చారు. మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య పీసీసీ ప్రెసిడెంట్‌గా చేసి బీఆర్ఎస్‌లో చేరితే ఇప్పుడు పరిస్థితి ఏంటి...? అని ప్రశ్నించారు. పొన్నాలకు పట్టిన గతే.. రేపు జీవన్ రెడ్డికి పడుతుందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సెటైర్లు గుప్పించారు.

## కాంగ్రెస్‌కు ప్రజలే బలం.. కార్యకర్తలే ధైర్యం: మంత్రి దామోదర రాజనర్సింహ

సంగారెడ్డి, న్యూస్‌వార్ ప్రతినిధి

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పార్టీ నేతలకు మంత్రి దామోదర రాజనర్సింహ(ఋఎశీఋతీఋ ఞఖఋఋతీఋంఅఎష్ఋ) పిలుపునిచ్చారు. సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశానికి మంత్రి దామోదర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నాయకుల్లో వర్గపోరు ఉంటే పార్టీకి నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పదవిని అనుభవించాలని మంత్రి అన్నారు.వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గాల పునర్విభజన ఉన్నా లేకున్నా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బలమని.. కార్యకర్తలే ధైర్యం, స్థైర్యమని స్పష్టం చేశారు. ప్రస్తుత రాజకీయాల్లో సిద్ధాంతాలు, విశ్వాసం తక్కువని... అవకాశవాదం ఎక్కువన్నారు. ఎప్పుడూ శత్రువుని తక్కువ అంచనా వేయకూడదని సూచించారు. 70 వేల ఉద్యోగాలను ప్రభుత్వం ఇప్పటికే భర్తీ చేసిందని వెల్లడించారు. ఆరోగ్య శాఖలో ఇంకో 3 నెలల్లో మొత్తం 20 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సన్నబియ్యం పథకం దేశంలో ఎక్కడా లేదని దామోదర రాజనర్సింహ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి పౌరుడికి డిజిటల్ హెల్త్ కార్డులు పంపిణీ చేస్తామని చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదని అన్నారు. 200 కోట్ల రూపాయల అభివృద్ధి పనులతో సింగూరు ప్రాజెక్ట్‌ను టూరిజం స్పాట్‌గా మారుస్తామని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, నీలం మధు, కాట శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు.

## కౌంటింగ్ వరకూ స్ట్రాంగ్ రూమ్‌లు తెరవద్దు.. ఈసీ కీలక ఆదేశాలు

తిరువనంతపురం: న్యూస్‌వార్ ప్రతినిధి

కేరళలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల కమిషన్ మంగళవారంనాడు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఓట్ల లెక్కింపు ముందువరకూ ఎట్టి పరిస్థితుల్లోనూ స్ట్రాంగ్ రూమ్‌లు తెరవరాదని ఆదేశాలిచ్చింది.కోజికోడ్‌లోని పెరంబ్ర నియోజకవర్గంలో ఈవీఎంలు ఉంచిన స్ట్రాంగ్‌రూమ్‌ను తెరిచారని, పాలక్కాడ్‌లోని నెన్మర నియోజకవర్గంలో మరో స్ట్రాంగ్ రూమ్‌ను తెరిచేందుకు ప్రయత్నించారని ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో కేరళ చీఫ్ ఎలక్టోరల్ అధికారి రతన్ యు కేల్కర్ తాజా ఆదేశాలు జారీ చేశారు. స్ట్రాంగ్‌రూమ్‌లు కానీ, సీల్‌వేయని రూములు కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ తెరవవద్దని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ సమగ్రత, పారదర్శకత, భద్రతను పరిరక్షించేందుకు అధికారులంతా ఈ సూచనలను పాటించాలని కోరారు.కాగా, ఏ ఒక్క స్ట్రాంగ్ రూమ్‌ను తెరవలేదని కోజికోట్ జిల్లా యంత్రాంగం వివరణ ఇచ్చింది. పోలింగ్ రికార్డుల వెరిఫై, అప్‌డేట్ కోసం సీల్ చేయని మెటీరియల్ రూమ్‌ను అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో తెరిచినట్టు జిల్లా ఎన్నికల అధికారిగా కూడా ఉన్న కలెక్టర్ స్నేహిల్ కుమార్ సింగ్ తెలిపారు. బిల్డింగ్ మొదటి అంతస్తులోని సీల్ వేసిన గదిలో ఈవీఎంలు, వీవీపాట్‌లు ఉన్నాయని, కేంద్ర పరిశీలకులు, అభ్యర్థుల ఏజెంట్ల పర్యవేక్షణలో ఉన్న ఈ సీల్డ్ గదిని ఎవరూ తెరవలేదని చెప్పారు. 140 నియోజకవర్గాలున్న కేరళ అసెంబ్లీకి పోలింగ్ ఏప్రిల్ 9న జరిగింది. మే 4న ఫలితాలు వెలువడతాయి.

## కెసిఆర్ హయాంలోనే సివిల్ సప్లయ్ లో అక్రమాలు: ఎంపి అర్వింద్

హైదరాబాద్:

భూముల ధరలు దేశవ్యాప్తంగా పెరిగాయని బిజెపి ఎంపి అర్వింద్ తెలిపారు. మాజీ సిఎం కెసిఆర్ చెప్పినవన్నీ కేంద్రం నిధులతో చేసినవేనని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 72 ఏళ్ల వయసులోనూ కెసిఆర్ పచ్చి అబద్ధాలు మాట్లాడారని, ఫీజు రీయింబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలు, భారీగా బకాయిలు పెట్టి పోయారని విమర్శించారు. కెసిఆర్ హయాంలోనే సివిల్ సప్లయ్ లో అక్రమాలు ప్రారంభమయ్యాయని, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆనాటి నుంచి కెసిఆర్ కోవర్టు అని అర్వింద్ తెలియజేశారు. కేంద్రం తెచ్చిన బిల్లులో కరెంట్ మీటర్ అనేది లేనేలేదని, రైతుల వద్ద కరెంట్ బిల్లు వసూలు చేయాలని కేంద్రం ఎక్కడా చెప్పలేదని అన్నారు. ఆదివాసీలకు పోడుభూములకు పట్టాలు ఇస్తానని కెసిఆర్ హామీ ఇచ్చారని, ఆదిలాబాద్ లో పోడుభూముల పట్టాలు అడిగిన మహిళలపై దౌర్జన్యాలు చేయించారని మండిపడ్డారు. తెలంగాణలో రైతులను ఆదుకోలేదు కానీ, పంజాబ్ కు వెళ్లి చెక్కులు ఇచ్చి వచ్చారని ఎంపి అర్వింద్ ధ్వజమెత్తారు.

## 2028 ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ కు బుద్ధి చెబుతారు: అడ్లూరి

హైదరాబాద్:

బిఆర్ఎస్ పాలనలో రైతుబంధు డబ్బుల కోసం బిఆర్ఎస్ ను కుదువపట్టారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆరోపించారు. రెండున్నరేళ్లలోపే రాష్ట్రం ఆగమైందనడం విడ్డూరం అని అన్నారు. మాజీ సిఎం వ్యాఖ్యలను అడ్లూరి ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి వడ్డీలు కట్టలేక ఉద్యోగులకు జీతం ఇవ్వలేని స్థితికి తెచ్చారని విమర్శించారు. గత పదేళ్లలో ప్రతిపక్ష నేతలు కనీసం మాట్లాడలేని పరిస్థితులు ఉండేవని తెలియజేశారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్ని పదవులు అనుభవించి ఇప్పుడు విమర్శిచడం సరికాదని అన్నారు. పార్టీ వీడవద్దని కాంగ్రెస్ నేతలు జీవన్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశామని, వారం రోజుల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలు



ప్రారంభిస్తామని అన్నారు. ధాన్యం కొనుగోళ్లపై కేంద్రమంత్రులను సిఎం కలిసినా స్పందన లేదని, వడ్ల కొనుగోళ్లు, యూరియా విషయంలో ఇబ్బందులు లేవు అని అన్నారు. 2028 ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ కు బుద్ధి చెబుతారని, జగిత్యాలలో సభ ఉన్నా మాజీ మంత్రి హరీష్ రావు ఢిల్లీ వెళ్లడం వెనుక ఆంతర్యమేంటి? అని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేసి చూపిస్తామని అడ్లూరి లక్ష్మణ్ సవాల్ విసిరారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

సంపాదకీయం...

# అనుకున్నదొకటి.. అయిందొకటి!

ఆటలో కచ్చితంగా ఓడిపోతామని తెలిశాక ఎవరైనా ఆడతారా? పరాజయంలో కూడా ఏదో ప్రయోజనం ఉంటే తప్ప ఎవరూ ఓడిపోయే ఆట ఆడాలనుకోరు. మరి కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ఎందుకని అంకెలు అంత స్పష్టంగా కనిపిస్తూ ఉండగా ఓడిపోవడానికి సిద్ధపడింది? ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం పార్లమెంట్లో మొట్టమొదటిసారి ఓటమిని చవిచూడటానికి ఎందుకు సిద్ధపడింది? ఈ నెల 16 నుంచి 18 వరకు మూడు రోజులపాటు జరిగిన పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలలో ప్రభుత్వం ప్రతిపాదించిన మూడు బిల్లులు వీగిపోతాయని ఆరవ తరగతి చదివే విద్యార్థి కూడా చెప్పగలడు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే హాజరయిన సభ్యులలో తప్పనిసరిగా మూడింట రెండువంతుల బలం ఉంటే తప్ప సాధ్యం కాదన్న విషయం నరేంద్ర మోడీకి, ఆయన ప్రభుత్వంలోని పెద్దలందరికీ బాగా తెలుసు. అయినా సరే, కేంద్ర ప్రభుత్వం ఈ మూడు బిల్లులను ప్రతిపాదించేందుకు ఈ సమయాన్ని ఎందుకు ఎంచుకున్నట్టు? ఇందులో ఒకటి చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లు. రెండవది నియోజక వర్గాల పునర్విభజనకు సంబంధించినది. మూడవది కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల సవరణకు సంబంధించిన బిల్లు. నిజానికి మామూలు పరిస్థితుల్లో ప్రతిపక్షాలు కూడా వీటిని వ్యతిరేకించవలసిన అవసరం లేదు. ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ బిల్లు. ఈ బిల్లు నిజానికి 2023లోనే ఏకగ్రీవంగా పార్లమెంట్ ఆమోదం పొంది ఉన్నది. దానిని ప్రస్తుతం డీలిమిటేషన్‌తో లింక్ చేస్తూ తీసుకురావడాన్ని ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు యోగేంద్ర యాదవ్ భాషలో చెప్పాలంటే ప్రతిపక్షాలను వాటికి ఆమోదం కానీ అంశంలో ఒప్పించేందుకు ఒక చీరను చుట్టి తీసుకొచ్చారు. పోలిక అభ్యంతరకరంగా ఉండవచ్చు కానీ ఆయన ఉద్దేశం డీలిమిటేషన్ బిల్లును మహిళా రిజర్వేషన్ బిల్లు ముసుగులో తీసుకువచ్చారు అని. ఒకవైపు ఐదు రాష్ట్రాలలో శాసనసభ ఎన్నికలు జరుగుతుండగా, ముఖ్యమైన రెండు రాష్ట్రాలలో (పశ్చిమ బెంగాల్, తమిళనాడు) పోలింగ్ ఇంకా జరగాల్సి ఉండగా ఇంత హడావుడిపడి బిల్లులు ఎందుకు ప్రవేశపెట్టాలనుకున్నట్టు? ఉర్దూలో 'నారా' అంటే నినాదం. మహిళలను విపక్షాలనుండి దూరం చేసి ఎన్నికలలో లబ్ధి పొందేందుకు నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్‌డిఎ ఈ నారీశక్తి వందన్ అధినియం బిల్లును మరొకసారి తెరమీదకి తెచ్చిందని అఖిలేష్ యాదవ్ అభిప్రాయం. 2029 ఎన్నికలలో మహిళాబిల్లుకు విపక్షాలు అడ్డుకొట్టాయన్న నినాదం తీసుకుని జనంలోకి వెళ్ళే ఆలోచన బిజెపి చేస్తున్నదని. అదే నిజమని ఒకటికి రెండుసార్లు శుక్రవారం సభలోపలా వెలుపలా జరిగిన సంఘటనలు స్పష్టం చేశాయి. సభలో రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయిన వెంటనే భారతీయ జనతా పార్టీ, దాని మిత్రపక్షాల మహిళాసభ్యులంతా ముందే తయారు



చేయించి పెట్టుకున్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేయడం ఒక ఉదాహరణ. అంతేకాదు, అంతకు ముందురోజు రాత్రి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వయంగా దేశంలోని మహిళలంతా తమవైపు చూస్తున్నారనీ, విపక్షాలు మద్దతు ఇవ్వకపోయినా, బిల్లు వీగిపోయినా తనకే లాభం అని చేసిన హెచ్చరికలాంటి వ్యాఖ్యలు అయినా, చివరగా చర్చకు సమాధానమిస్తూ హోంమంత్రి అమిత్ షా మాట్లాడిన మాటలు అయినా కచ్చితంగా ఈ సవరణ బిల్లు వీగిపోనున్నదని వారికి ముందే తెలుసునన్న విషయం స్పష్టం చేశాయి. అంతేకాదు, ఇదంతా మోడీ ప్రభుత్వం ఒక రాజకీయ ఎత్తుగడగా చేసిందని అర్థమైంది. ఈ బిల్లును వ్యతిరేకించడానికి మొత్తం ప్రతిపక్షం ఒక్కటైందన్న విషయం కూడా రాహుల్ గాంధీతో సహా ప్రతిపక్ష సభ్యులందరి మాటల్లో స్పష్టంగా అర్థం అయింది. చరిత్ర సృష్టించాలంటే వేగం మాత్రమే చాలదు ప్రజాస్వామ్యంలో ఒక్కోసారి ప్రతిపక్షానిది పైచేయి కావడం పెద్ద విశేషమేమీ కాదు. ప్రజాస్వామ్యానికి ఉండే గొప్పతనమే అదని మర్చిపోకూడదు. గెలుపు ఓటముల మాట అలా ఉంచితే ఎన్‌డిఎ ఎందుకు ఇలా చేసింది? ప్రతిపక్షాలు ఎందుకు దీనిని వ్యతిరేకించాయి? లోకసభలో ఓటింగ్ పూర్తయి మహిళా బిల్లు వీగిపోయిందన్న వార్త వెలువడిన క్షణాల్లోనే ఫెమినిస్టుల దగ్గరినుండి సామాన్యుల దాకా చాలామంది 'అయిపోయింది, మహిళలకు మళ్లీ మొండిచెయ్యి చూపించారు' అని సామాజిక మాధ్యమాల్లో విరుచుకుపడ్డారు. ఎన్‌డిఎ ఆశించింది అదే. ఇండియా కూటమితోబాటు మిగిలిన పక్షాలన్నీ దీని మీద మహిళా లోకానికి సంజాయిషీ లేదా వివరణ ఇచ్చుకుంటూ దేశమంతా తిరగాలన్నది ఎన్‌డిఎ పథకం. మహిళా సంఘాలు, ఫెమినిస్టులు మరోసారి నిరాశ చెందడానికి కారణం ఉంది. 30 ఏళ్ళుగా వాళ్ళు ఎంత ప్రయత్నించినా మహిళా రిజర్వేషన్ల వ్యవహారం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నది. సభలో బిల్లు వీగిపోగానే అధికారపక్ష మహిళాసభ్యుల నిరసనతో మొదలై ఎన్‌డిఎ ఇచ్చిన పిలుపుమేరకు శనివారంనాడు దేశమంతటా 'ప్రతిపక్షాలు మహిళా వ్యతిరేకులు' అంటూ ఎన్‌డిఎ పక్షాలు నిరసన మొదలుపెట్టాయి. 'చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యం పెంచేందుకు మేం ప్రయత్నిస్తుంటే ప్రతిపక్షాలు వాళ్ళని సభలోకి రాకుండా అడ్డుకుంటున్నాయి' అన్న ప్రచారం పెద్దయెత్తున ఎన్‌డిఎ పక్షాలు మొదలుపెట్టాయి. మీడియాలో అత్యధికులు దీనికి వంతపాడటంలో ఆశ్చర్యమేమీలేదు. కొన్ని తెలుగు పత్రికలు 'నెగ్గని మహిళా కోటా, ఆమెకు మళ్లీ నిరాశే, నారి సారీ' వంటి శీర్షికలు పెట్టి మహిళా రిజర్వేషన్ బిల్లుకు ప్రతిపక్షాలు అడ్డం కొట్టాయన్న అర్థం వచ్చే విధంగా రాసాయి. ఇది విషయాన్ని సరిగా అర్థం చేసుకోకపోవడం అయినా కావచ్చు లేదా ఎన్‌డిఎ ఎజెండాను ముందుకు తీసుకుపోయే క్రమంలో ఉద్దేశపూర్వకంగానే ఇటువంటి శీర్షికలు పెట్టి ఉండవచ్చు. సమయంలో ప్రముఖ విప్లవకవి శివసాగర్ కవిత ఒకటి గుర్తొస్తున్నది. 'ఆకాశంలో సగం నువ్వు, అనంతకోటి నక్షత్రాల్లో సగం నువ్వు, సగం నేను' అంటాడాయన స్త్రీని ఉద్దేశించి. ఆకాశంలో సగం అయితే అయింది గాని స్త్రీ మన చట్టసభల్లో మాత్రం సగం కాదు. గణాంకాలు పరిశీలించినట్లయితే 18వ లోకసభలో మహిళల ప్రాతినిధ్యం 13.6% అంటే 74 మంది మహిళ ఎంపీలు ఉన్నట్లు లెక్క. చట్టసభలకు ప్రతినిధులను పంపేందుకు జరిగే ఎన్నికలలో ఓట్లు వేసే మహిళల సంఖ్య పెరుగుతున్నదే తప్ప చట్టసభల్లోకి మాత్రం తక్కువమంది వెళ్తుండటం జీవిత సత్యం. అందరి కళ్లూ బెంగాల్‌పైనే! చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్లు, దేశంలోని నియోజకవర్గాల పునర్విభజన, వాటి సంఖ్య పెంపు. ఈ అంశాలను విడివిడిగా చూద్దాం. ప్రపంచంలోనే అత్యంత పెద్దది, చైతన్యవంతమైనది అయిన భారతదేశ ప్రజాస్వామ్యంలో నానాటికీ పెరుగుతున్న ఓటరు చైతన్యంలో మహిళల భాగస్వామ్యం విస్మరించడానికి వీల్లేనిది. చట్టసభలకు తమ ప్రతినిధులను ఎన్నుకునే క్రమంలో చైతన్యవంతులైన మహిళల సంఖ్య ఏ ఎన్నికకు ఆ ఎన్నికలో పెరుగుతున్నా అదే చట్టసభలలో వారి ప్రాతినిధ్యం మాత్రం పెరగడం లేదు. ఈనాటికీ వివిధ రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికవుతున్న మహిళల సంఖ్య సగటున తొమ్మిది శాతం దాటడం లేదు. పార్లమెంటులో అది 15 శాతానికి మించడం లేదు. 147 కోట్ల జనాభా గలిగిన భారతదేశంలో 48% మహిళలు ఉన్నట్టు తాజా గణాంకాలు చెబుతున్నాయి. అదే నిష్పత్తిలో చట్టసభలలో వారికి ప్రాతినిధ్యం లేదు. నిజానికి 2023లో పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించిన 33 శాతం రిజర్వేషన్లు కాకుండా జనాభా ప్రాతిపదికన వారికి 48 శాతం రిజర్వేషన్ కల్పించి, అది వెంటనే 2029లో జరగబోయే లోకసభ, దానికి ముందు వెనక జరిగే శాసనసభల ఎన్నికల్లో అమల్లోకి తీసుకురావాల్సిన బాధ్యత అన్ని రాజకీయపక్షాలది.


# రాష్ట్రవ్యాప్తంగా బాబు జన్మదిన వేడుకలు

## కేక్ కటింగ్‌లు, రక్తదాన శిబిరాలు

## దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ

**అమరావతి,**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ కార్యకర్తలు, అభిమానులు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. కేక్ కటింగ్, అన్నదానం, రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించి తమ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా వేదికగా కూడా సీఎంకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. చంద్రబాబు జన్మదినం సందర్భంగా అనంతపురంలో సంబరాలు అంబరాన్నంటాయి. టీడీపీ కార్యాలయం లో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ షరీఫ్, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్.. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. పార్టీ కార్యాలయానికి టీడీపీ నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సంబరాలు చేసుకున్నారు. సీఎం పుట్టిన రోజు సందర్భంగా కళ్యాణదుర్గంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు.. రక్త దానం చేసి శిబిరాన్ని ప్రారంభించారు. మెగా రక్తదాన శిబిరానికి వేలాదిగా టీడీపీ అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఇప్పటికే ఐదు వేల మందికి పైగా రక్తదానం చేశారు. మెగా రక్తదాన శిబిరంలో ఎన్టీఆర్ ట్రస్ట్, రెడ్ క్రాస్‌తో పాటు పలు జిల్లాలకు చెందిన స్వచ్ఛంద రక్తదాన సంస్థలు పాల్గొన్నాయి. నెల్లూరు జిల్లా ఆత్మకూరులో మంత్రి ఆనం రామనారాయణ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఏఎంసీ ప్రాంతంలో ఆనం భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. జిల్లా నలుమూలల నుంచి కూటమి పార్టీల నేతలు, శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చంద్రబాబు ఆయురారోగ్యాలతో ఉండాలని మంత్రి ఆనం కుటుంబసభ్యులు మహాయజ్ఞం నిర్వహించారు. పది వేల మంది మహిళలకు చీరలు, కుట్టు మిషన్ల పంపిణీకి ఏర్పాట్లు చేశారు. శ్రీ సత్య సాయి జిల్లా కదిరిలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా కదిరిలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో టీడీపీ నేతలు ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో జీవించాలని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, టీడీపీ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూటమి నేతలు ఆలయంలో కొబ్బరికాయలు కొట్టారు. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆర్థిక విధ్వంసం, అరాచకం నుంచి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నేత ముఖ్యమంత్రి చంద్రబాబు అని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. భారతదేశ రాజకీయాలు చంద్రబాబు చుట్టూ తిరుగుతున్న పరిస్థితి ఉందన్నారు. తెలుగుజాతి రాజకీయాలలో చంద్రబాబు ఒక చరిత్ర అని చెప్పుకొచ్చారు. నిరంతరం రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆకాంక్షించారు. సీఎం చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో సీబీఎన్



జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుప్పం ప్రజల దాహార్తి తీర్చిన అపర భగీరథుడు చంద్రబాబు చిత్ర పటానికి మూడువందల బిందెల కృష్ణా జలాలతో మహిళలు అభిషేకం చేశారు. వంద ట్రాక్టర్లతో సీఎం చిత్రాలతో పల్లకీలతో ఊరేగింపు, భారీ బైక్, ఈ సైకిళ్లతో ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబు పేరుమీద నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. స్విమ్స్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి.. సుమారు వెయ్యి మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. నాలుగు మండలాల్లో పేదలకు అన్న క్యాంటీన్ల ద్వారా ఉచిత భోజనం పంపిణీ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్నదానం, రక్తదాన శిబిరాలు, వృద్ధులు, వికలాంగులకు వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు. తణుకులో సీఎం జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఘనంగా నిర్వహించారు. మహిళలు చే కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే. వ్యాపార ఉపాధి కల్పన కోసం 15 మందికి తోపుడు బండ్లు, 8 మందికి ఎగ్ కార్ట్‌ను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. చంద్రబాబు జన్మదినం సందర్భంగా కాణిపాకం పుణ్యక్షేత్రంలో చైర్మన్ మణి నాయుడు, ఎమ్మెల్యే మురళీమోహన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబుకు నిండు నూరేళ్ల జీవితాన్ని... ఆయురారోగ్యాలను ప్రసాదించాలని, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని టీడీపీ నేతలు ప్రార్థించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు, విశాఖపట్నం 44వ వార్డు ఇన్‌ఛార్జ్ కోయిలాడ వెంకటేశ్ ఆధ్వర్యంలో అక్కయ్యపాలెంలో 500 మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

కాకినాడ జిల్లా టీడీపీ కార్యాలయంలో సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు వైభవంగా నిర్వహించారు. పార్టీ నేతలు, కార్యకర్తలు రక్తదానం చేశారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ రాజశేఖర్.. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఏలూరు టీడీపీ జిల్లా కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకల్లో భాగంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే బడేటి చంటి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కడప జిల్లా వ్యాప్తంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. టీడీపీ నేతలు జిల్లాలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదానాలు నిర్వహించారు. హనుమాన్ జంక్షన్‌లో ఆశాజ్యోతి దివ్యాంగుల ఆశ్రమంలో విజయ డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు జరిగాయి. హ్యాండిక్యాప్డ్‌లతో కలిసి చలసాని ఆంజనేయులు కేక్ కట్ చేశారు. ఆపై చిన్నారులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ.. సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన వ్యక్తి సీఎం చంద్రబాబు అని తెలిపారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయిలో గుర్తించే విధంగా రూపుదిద్దిన శ్రమజీవి అని కొనియాడారు. నిపుణుల కన్నా అడ్వాన్స్‌గా ఆలోచించగలిగే వ్యక్తి సీఎం చంద్రబాబు అని అన్నారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉండాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని చలసాని ఆంజనేయులు పేర్కొన్నారు.

# చమురు ధరలు దిగిరావచ్చు

## యూఎస్ ఇంధన శాఖ మంత్రి క్రిస్‌రైట్

**వాషింగ్టన్,**

యూఎస్, ఇరాన్ మధ్య రాజీ కుదరకపోవచ్చన్న భయాలతో చమురు ధరల మళ్లీ పెరగడం మొదలెట్టాయి. ఈ నేపథ్యంలో అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్‌రైట్ కీలక వ్యాఖ్యలు చేశారు. యూఎస్‌లో ఇంధన ధరలు ఇప్పటికే గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయని అన్నారు. అయితే, వచ్చే ఏడాది వరకూ గ్యాలన్ పెట్రోల్ ధరలు 3 డాలర్లకు పైబడే ఉండవచ్చని అన్నారు. 'ధరలు ఇప్పటికే పతాకస్థాయికి చేరుకున్నాయి. కాబట్టి ఇక తగ్గడం మొదలు కావచ్చు. ఈ ఏడాది చివర్లో లేదా వచ్చే ఏడాదికి కానీ ధరలు దిగిరాకపోవచ్చు' అని తాజాగా ఒక మీడియా సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పేర్కొన్నారు. యుద్ధానికి ముగింపు పడితే ధరలు సహజంగానే తగ్గుముఖం పడతాయని అన్నారు. ప్రభుత్వ వర్గాలు మాత్రం ఇందుకు భిన్నమైన వాదనను వినిపిస్తున్నాయి. ఈ ఎండాకాలంలోనే ధరలు దిగొచ్చే అవకాశం ఉందని యూఎస్ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ చెబుతున్నారు. గ్యాలన్ పెట్రోల్ ధర 3 డాలర్ల కంటే దిగువకు చేరుకుంటుందని అన్నారు. ప్రస్తుతం యూఎస్‌లో సగటు పెట్రోల్ ధర గ్యాలన్‌కు 4 డాలర్లుగా ఉంది. అమెరికాలో ఇంధన ధరలు పెరగడంతో ట్రంప్ ప్రభుత్వానికి రాజకీయంగా ఎదురుగాలులు వీస్తున్నాయి. ప్రస్తుతం చట్టసభల్లో అధికార రిపబ్లికన్ పార్టీకి స్వల్ప స్థాయి మెజారిటీ ఉంది. నవంబర్‌లో మిడ్‌టర్మ్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రజల మద్దతును నిలుపుకోవడం ట్రంప్ ప్రభుత్వానికి సవాలుగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు. ఇక హోర్ముజ్ దిగ్బంధనం కొనసాగుతున్న వేళ అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర ఆరు శాతం మేర పెరిగి 95.86 డాలర్లు చేరుకుంది. మరోవైపు, ఆ జలసంధిలో ఇరాన్ నౌకను అమెరికా తాజాగా స్వాధీనం చేసుకోవడం పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చింది. యూఎస్ చర్యలపై ఇరాన్ అగ్గిమీద గుగ్గిలమవుతోంది.

# అమెరికా చరిత్రలో అతిపెద్ద రిఫండ్

**వాషింగ్టన్,**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాలు చెల్లుబాటు కావంటూ అక్కడి సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించిన నేపథ్యంలో సుంకాల తిరిగి చెల్లింపు పక్రియ ప్రారంభమైంది. అమెరికా కస్టమ్స్ బోర్డర్ ప్రొటెక్షన్ ఇందుకోసం ఆన్‌లైన్ సిస్టమ్‌ను తీసుకొచ్చింది. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 8 గంటల నుంచి దిగుమతిదారులు, వారి బ్రోకర్లు క్లెయిమ్‌లను సబ్మిట్ చేయొచ్చు. అమెరికా చరిత్రలో ఇది అతిపెద్ద రిఫండ్ పక్రియగా నిలవనుంది. గతేడాది ట్రంప్ వివిధ దేశాలపై ఎడాపెడా సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. అయితే, 1977 నాటి అత్యవసర అధికారాల చట్టం కింద ట్రంప్ ఈ సుంకాలను విధించడం రాజ్యాంగ విరుద్ధమని ఈ ఏడాది ఫిబ్రవరి 20న సుప్రీంకోర్టు 6–3 మెజారిటీతో తీర్పునిచ్చింది. పన్నులు విధించే అధికారం కాంగ్రెస్‌కు మాత్రమే ఉంటుందని స్పష్టంచేసింది. సుంకాలు చెల్లుబాటు కాకపోవడంతో ఆ మొత్తం రిఫండ్ చేయాలని కోర్టు ఆదేశించింది. ఈ సుంకాలను చెల్లించిన వ్యాపార సంస్థలు, దిగుమతిదారులు ఈ రిఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ట్రంప్ వెలువరించిన ఉత్తర్వుల అనంతరం 3.30 లక్షల మంది దిగుమతిదారులు దాదాపు 166 బిలియన్ డాలర్లను సుంకాల రూపంలో చెల్లించారు. ఇందులో 56,497 మంది దిగుమతిదారులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వారికి వడ్డీతో కలిపి సుమారు 127 బిలియన్ డాలర్లు ప్రస్తుతం వాపసు ఇవ్వడానికి ట్రంప్ సర్కారు సిద్ధమవుతోంది. ÷–లకెయిమ్ ఆమోదం పొందిన తర్వాత సుమారు 60 నుంచి 90 రోజుల్లో డబ్బు తిరిగి రానుంది. సాంకేతిక సమస్యల వల్ల కొంత ఆలస్యం జరగొచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. ఇటీవల చెల్లించిన సుంకాలను ముందుగా వాపస్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంటే తొలుత చెల్లించిన వారికి ఆలస్యం కానుంది. దిగుమతిదారులు తాము పొందిన రిఫండ్‌ను వినియోగదారులకు పంచాల్సిన అవసరం లేదు.

# ప్రతీ జిల్లాకు ఐదు చొప్పున పశువసతి గృహాలు..

**పశు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా పశుపోషకులకు ఆర్థిక సాధికారత..**

**పశువసతి కేంద్రానికి రూ. 10 లక్షల అంచనా వ్యయం అరెకరం స్థలం కేటాయింపు..**

**పశుకిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రూ. 3 లక్షల వరకూ రుణ సదుపాయం..**

**ప్రైవేట్ వడ్డీ రుణభారం నుండి పశుపోషకులకు విముక్తి..**

**పశువసతి గృహాల ద్వారా నిరాశ్రయ పశువులకు ఆశ్రయం**

**పశుసంవర్ధక శాఖ సంచాలకులు డా. టి. దామోదర్ నాయుడు.**

**విజయవాడ,**

గేదెలు, ఆవులు, మేకలు, గొర్రెలు, పందులు పెంచే పశువుల కాపరులకు చేయూతను ఇచ్చేందుకు పశుకిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ సంచాలకులు డా. టి. దామోదర్ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. అంతే కాకుండా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను వినియోగించి జిల్లాకు ఐదేసి చొప్పున నియోజకవర్గాల కేంద్రాలకు సమీపంలో పశువసతి గృహాలను నిర్మించనున్నట్లు అయన చెప్పారు. పశుకిసాన్ క్రెడిట్ కార్డు పొందడానికి రాష్ట్రం లోని స్వంత భూమి కవులు భూమి కలిగిన పశుపోషకులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు అర్హులు. పశువుల సంఖ్యను బట్టి ఎలాంటి పూచీకత్తు లేకుండా గరిష్టంగా 3 లక్షల వరకూ రుణసదుపాయం బ్యాంకు నియమ నిబంధనలు అనుసరించి పశుపోషకులు పొందవచ్చునని అయన చెప్పారు. రుణ సదుపాయం పొందగోరు పశుపోషకులు సమీప బ్యాంకు శాఖను సందర్శించి పశుకిసాన్ క్రెడిట్ కార్డు నమూనా దరఖాస్తు ఫారం పొందాలన్నారు. ఆధార్ కార్డు, భూమి పత్రాలు, పశువుల వివరాలు, పాస్ పోర్టు ఫోటో, పశువైద్యాధికారి సర్టిఫికెట్ జత చేసి దరఖాస్తు సమర్పించవలసి ఉంటుందని ఆయన చెప్పారు. రుణ సదుపాయం పొందిన రైతులు పశువుల దాణా కొనుగోలు, మెరుగైన పశువుల యాజమాన్యం వంటివి అందించడానికి ఎక్కువ వీలు సమర్థత కలుగుతుందన్నారు. ఎటువంటి పూచీకత్తు లేకుండా 7 శాతం వడ్డీతో ఋణం అందించడం జరుగుతుందన్నారు. సంవత్సరం లోపున ఋణం తిరిగి చెల్లిస్తే మూడు శాతం వడ్డీ రాయితీ పొందవచ్చునని ఆయన తెలిపారు. రాష్ట్రం లోని పశుపోషకులు అందరూ అవగాహనా పెంచుకుని ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధిక వడ్డీలకు రుణాలు పొందకుండా ప్రభుత్వం వారు అతి తక్కువ వడ్డీకి అందిస్తున్న పశు కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా పశువుల కొనుగోలు దాణా సౌకర్యం మెరుగైన పశుయజ మాన్యం చేపట్టి ఆర్థిక స్వావలంబన పొందాలని జీవన ప్రమాణాలు మెరుగు పరుచుకోవాలని గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి తొలిమెట్టుగా నిలవాలని పశుసంవర్ధక శాఖ సంచాలకులు ఈ సందర్భంగా కోరారు. పశువసతి గృహాల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని రెవెన్యూ శాఖ ద్వారా కేటాయిస్తామన్నారు. నిర్మాణ బాధ్యతను గ్రామీణాభివృద్ధి శాఖ నిర్వహిస్తుందని చెప్పారు. పశువులకు వైద్య సేవలు అందించే బాధ్యత పశుసంవర్ధక శాఖ చేస్తుందని వసతి గృహాల రోజువారీ నిర్వహణను స్వయం సహాయక సంఘాలు చేపడతాయని అయన చెప్పారు. రాష్ట్రం లోని జంతు అభిమానులు, జంతు సంక్షేమ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు ఈ పథకం విజయవంతం కావడానికి తమవంతు సహాయ సహకారాలు అందజేయాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఒక్కొక్క పశువసతి గృహంలో 20 నుండి 25 పెద్ద పశువులకు నివాస సౌకర్యం కల్పించనున్నారు. మిగులు స్థలంలో పశువుల మేత కొరకు గడ్డి సాగు పశువులకు త్రాగునీరు ఏర్పాటు చేస్తారని అయన చెప్పారు. ఒక్క వసతి గృహం నిర్మాణానికి రూ. 10 లక్షలు అంచనా వ్యయం చేశామని అరెకరం స్థలం కేటాయింపు చేశామని చెప్పారు. తప్పిపోయిన పశువులు, పట్టుబడిన పశువులు, నిరాదరణ పశువులు, అనాథ పశువులు రద్దీగా ఉండే ప్రాంతాలలో తిరుగుతూ వాహనదారులకు ఇబ్బందిని కలగజేయడం చేస్తున్నాయని చెప్పారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

# బాధితునికి అండగా ఇ ఎల్ వి భాస్కర్





**గట్టుపల్ న్యూస్ వార్ ప్రతినిధి:**

గట్టుప్పల్ మండలానికి చెందిన పెదగాని గిరి వెన్నుముక సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఇ ఎల్ వి భాస్కర్ గిరికి ఆర్థికంగా సహకరించి విజయవంతంగా శస్త్రచికిత్స జరిపించారు. డిశ్చార్జ్ అనంతరం గిరి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించిన సందర్భంలో గిరి కుటుంబానికి మరో 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి, అతని కుటుంబంలో ధైర్యం నింపారు. తదనంతరం ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు నెల రోజుల పాటు అవసరమైన మందులను గిరికి అందజేశారు.

# చౌటుప్పల్లో వెహికల్అండర్ పాస్ ఏర్పాటు చేయండి

**మునుగోడు న్యూస్ వార్ ప్రతినిధి :**

చౌటుప్పల్ జాతీయ రహదారి పై లక్కారం దగ్గర వెహికల్ అండర్ పాస్ ఏర్పాటు చేయాలని మునుగోడు క్యాంపు కార్యాలయంలో శాసన సభ్యులు కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డిని కలసి చౌటుప్పల్ ప్రజా ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చౌటుప్పల్లో లక్కారం స్టేజి వద్ద ఉన్న పియుపి (పబ్లిక్ అండర్ పాస్ ) వల్ల గ్రామానికి వచ్చే స్కూల్ బస్ లు మరియు పెద్ద వాహనాలు ధర్మోజీగూడెం పోయి యూ టర్న్ తీసుకోని లక్కారం రావాల్సిన పరిస్థితి ఉందని . మరియు లక్కారం ఏరియా లో సుమారు 6 ఫంక్షన్ హాల్స్ ఉన్నాయి ఈ ఫంక్షన్ హాల్ లలో జరిగే శుభ కార్యాల సమయం లో ఈ పియుపి దగ్గర ట్రాఫిక్ జాం అవుతున్నందున మరి వివాహ సీజన్ లలో అయితే గంటల కొద్దీ ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని. ప్రస్తుతం చౌటుప్పల్ పట్టణం లో ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు జరుగుతున్నందున పియుపి ద్వారానే యూ టర్న్ తీసుకునేందుకు ఈ పియుపి స్థానం లో వియుపి (వెహికల్ అండర్ పాస్ ) ఏర్పాటు చేయాలని కోరుతూ. మరియు లక్కారం నుండి చౌటుప్పల్ వెళ్లేందుకు సర్వీస్ రోడ్డు దర్గా వరకే ఉన్నందున దర్గా నుండి చౌటుప్పల్ వరకు సర్వీస్ రోడ్డు పునరుద్ధరించాలని కోరుతూ వినతి పత్రం పంపించారు. ఈ కార్యక్రమం లో చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ వైస్



చైర్మన్ ఆకుల ఇంద్ర సేన రెడ్డి, జిల్లా మచ్చ శాఖ అధ్యక్షులు పాశం సంజయ్ బాబు, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ బద్రి గాలయ్య, మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, వార్డు అధ్యక్షులు పాశం శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు గుండెబోయిన నర్సింహా, పాశం రవి తేజ పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారం అందించిన కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్






**మునుగోడు న్యూస్ వార్ ప్రతినిధి:**

మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2025-2026 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ప్రథమ స్థానం ద్వితీయ స్థానం తృతీయ స్థానం పొందిన విద్యార్థిని విద్యార్థులకు తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద మనుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దంపతులు 25000, 15000, 10000 రూపాయల నగదు బహుమతితో పాటు జ్ఞాపికలను అందజేశారు. మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం జరిగిన ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ లక్ష్మీ మాట్లాడుతూ ఫౌండేషన్ ఇచ్చే ఈ నగదు పురస్కారం విద్యలో రాణిస్తున్న పేద విద్యార్థులకు ఎంతో ఉపకరిస్తుందని పేర్కొన్నారు గత సంవత్సరం కూడా తమ ఫౌండేషన్ ద్వారా18 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న 151 మంది విద్యార్థులకు 2450000 రూపాయలు పారితోషికంగా అందించామని. 2024-2025 విద్యా సంవత్సరంలో కూడా సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా పదవ తరగతిలో మొదటి ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన 62 ప్రభుత్వ పాఠశాలలోని 189 విద్యార్థిని విద్యార్థులకు కూడ 15000, 10000, 7500 రూపాయల నగదు ప్రోత్సాహాన్ని అందజేసినట్లు తెలియజేశారు. ఫౌండేషన్ ద్వార భవిష్యత్తులో కూడా ఇటువంటి సహాయ సహకారాలు అందిస్తామని, భగవంతుడు ప్రతి ఒక్కరికి ఎంతో కొంత ఇస్తుంటాడు తమకున్న దాంట్లో తోచినంత ఇతరులకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తనకంటే కూడా తన శ్రీమతి లక్ష్మి సమాజం కోసం పరితపిస్తుందిని అన్నారు. కరోనా కాలంలో ఐదు కోట్ల రూపాయల విలువచేసే నిత్యవసర సరుకుల పంపిణీలో ఆమె కీలకపాత్ర పోషించిందని గుర్తు చేశారు.. ప్రభుత్వ బడుల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులను మనం ప్రోత్సహించాల్సిందేనని వాళ్ళ తల్లిదండ్రులకు అండగా ఉండాల్సిందేనని పిల్లల భవిష్యత్తు కోసం మరింత సహాయం చేయాల్సిందేనని తీర్చి చెప్పారు. నేను బడిని గుడితో సమానంగా చూసే వ్యక్తిని అని మానవసేవే మాధవ సేవగా భావించి సమాజంలో మార్పు తీసుకురావాలన్నారు.. మనుగోడులో రాజగోపాల్ రెడ్డి ఒక్కడే అనుకుంటే కాదని ప్రతి ఒక్కరూ మీ గ్రామాలలో మీకు చేతనేంత సహాయం చేయాలని కోరారు.. విద్యా వైద్యం సమాజంలో రెండు కండ్ల లాంటివి అని ప్రతి ఒక్కరూ గురుతర బాధ్యతగా ఆ విషయాల కోసం సహాయం చేయాలన్నారు. పేద తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తూ అవసరమైతే బంగారం అమ్మి కూడా చదివిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం విద్యా వైద్య విషయంలో సమూల మార్పులు తీసుకొస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ విద్యార్థిని విద్యార్థులను సెల్ఫోన్లకు దూరంగా ఉంచాలని, డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ గేమ్స్ బెట్టింగ్స్ కు ఆకర్షితులు కాకుండా అనునిత్యం పిల్లల ప్రవర్తనను గమనిస్తూ చెడు మార్గం వైపు వెళ్లకుండా కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉందని అన్నారు... మనకోసం మనం బ్రతకడంలో గొప్పేం లేదని మనకోసం మనం బ్రతుకుతూ మన చుట్టూ ఉన్న వారి కోసం బ్రతకడమే గొప్పతనం అని ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న వారి కోసం ఎంతో కొంత సహాయపడాలని కోరారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు చేస్తున్న ఈ సహాయానికి విద్యార్థిని విద్యార్థులు ఎంతో స్ఫూర్తి పొంది భవిష్యత్తులో తాము కూడా ఎదిగి పదిమందికి సహాయం చేసే విధంగా తయారవుతామని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దంపతులకు హామీ ఇచ్చారు.

# ప్రతి విద్యార్థి స్వతంత్రంగా చదవగలిగే స్థాయికి చేరుకోవడమే లక్ష్యం... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంతో పఠన సామర్థ్యంలో గణనీయమైన పురోగతి




ప్రతి విద్యార్థి స్వతంత్రంగా చదవగలిగే స్థాయికి చేరుకోవడమే లక్ష్యంగా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఖమ్మం ఎస్ ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ విజయోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత ఆరు నెలలుగా జిల్లాలో విజయవంతంగా అమలు చేసిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం వల్ల విద్యార్థుల పఠన సామర్థ్యం గణనీయంగా పెరిగినట్లు స్వతంత్ర సంస్థ నిర్వహించిన తనిఖీల్లో వెల్లడైందని తెలిపారు. ఈ పురోగతిపై వారు సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలంటే పఠన సామర్థ్యం అత్యంత కీలకమని భావించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పిల్లలతో ప్రత్యక్షంగా సంభాషిస్తూ నిర్వహించామని, వారానికి ఒకసారి అంచనాలు నిర్వహిస్తూ, ఫలితాల ఆధారంగా వ్యూహాలను మారుస్తూ ముందుకు తీసుకెళ్లామని అన్నారు. విద్యార్థుల స్థాయిని బట్టి ప్రత్యేక పాఠ్య సామగ్రిని రూపొందించా మని, ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి వారికి వేర్వేరు విధానాలు అమలు చేశామని తెలిపారు. ఏఐ సాంకేతికతతో ప్రత్యేక యాప్ను అభివృద్ధి చేసి, ఉపాధ్యాయులపై అంచనాల భారం లేకుండా సులభంగా విద్యార్థుల ప్రగతిని అంచనా వేయగలిగే విధంగా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఆనంద దాయకంగా రూపొందించడంతో పిల్లలు ఆసక్తిగా పాల్గొన్నారని పేర్కొన్నారు. డిసెంబర్ నెల నుంచి ప్రతిభావంతులైన విద్యార్థులకు, వెనుకబడిన విద్యార్థులకు వేర్వేరు పాఠ్య సామగ్రిని అందించామని, రోజూ పాఠశాల సమయాల్లోనే సాయంత్రం 3 నుండి 4 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ప్రతి రోజు ఉపాధ్యాయుల,విద్యార్థుల కార్యకలాపాలు, కథల పఠనం వంటి అంశాలతో సమగ్ర ప్రణాళికను అమలు చేశామని వివరించారు. అక్షరాలు, పదాలు, వాక్యాలు అనే మూడు స్థాయిలలో విద్యార్థుల పఠన సామర్థ్యాల అంచనా నిర్వహించామని తెలిపారు. అక్టోబర్లో కార్యక్రమం ప్రారంభించినప్పుడు సుమారు 55 శాతం విద్యార్థులు అక్షర స్థాయిలో, 34 శాతం పదాల స్థాయిలో, 11 శాతం వాక్య స్థాయిలో ఉన్నారని చెప్పారు. 21 వారాల కృషి ఫలితంగా ప్రస్తుతం 29 వేల మంది విద్యార్థుల్లో 85 శాతం మంది వాక్యాలు చదవ గలుగుతున్నారని, మొత్తం 21,309 మంది విద్యార్థులు వాక్య పఠనంలో నైపుణ్యం సాధించారని తెలిపారు. పిల్లలు సహజంగానే ఆసక్తి కలిగినవారని, వారికి పఠనంపై నమ్మకం పెరిగితే వారు మరింత జ్ఞానం స్వయంగా సంపాదించ గలరని అన్నారు. జిల్లాలోని పలు శాఖల అధికారులు కూడా పాఠశాలలను సందర్శించి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ, వెనుకబడిన మండలాలు, క్లస్టర్లలో మెరుగుదలకు సహకరించారని తెలిపారు. ఎన్నికలు, దసరా సెలవులు వంటి అనేక అంతరాయాలు వచ్చినప్పటికీ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగించా మని, అందువల్లే మంచి ఫలితాలు సాధించగలిగామని అన్నారు. ప్రతి బుధవారం అంచనా ఫలితాలను విశ్లేషిస్తూ, నిరంతర కృషితో 11 శాతం నుంచి 85 శాతం వరకు సాధించిన ఈ ప్రయాణం ఒక్క రోజులో సాధ్యంకాలేదని, ప్రతి వారం మెరుగుదల సాధించామని తెలిపారు. ఈ విజయానికి ఉ, సిబ్బంది అందరూ గర్వించాల్సిన అవసరం ఉందన్నారు. తాను యూపిఎస్సి సన్నద్ధతలో ఉన్న సమయంలో అజర్ నివేదికల్లో 5వ తరగతి విద్యార్థుల్లో 55 శాతం మంది 2వ తరగతి పుస్తకాలు కూడా చదవలేరని పేర్కొనబడిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే ఖమ్మం జిల్లాలో ఇప్పుడు ఆ పరిస్థితి మారిందని అన్నారు. ఫిబ్రవరి 2026లో రాజజు=ు బృందం విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని అంచనా వేసిందని తెలిపారు. ఇదే సమయంలో ఎవ్రీ చైల్డ్ రీడ్స్ డేటా కూడా ఇదే స్థాయిలో ఉందని, డేటాలో ఎలాంటి వ్యత్యాసం లేకపోవడం ఈ కార్యక్రమం సమర్థతను నిరూపిస్తుందని తెలిపారు. మంచి పఠన నైపుణ్యాలు ఉండటం వల్ల విద్యార్థులు ఇతర విషయాలను సులభంగా అర్థం చేసుకుని విశ్లేషణాత్మక నైపుణ్యాలను పెంపొందించు కుంటారని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో పద పఠనం సగటు 29 శాతం కాగా, ఖమ్మం జిల్లాలో 53 శాతం ఉందని, వాక్య పఠనం రాష్ట్రంలో 32 శాతం కాగా, ఖమ్మంలో 52 శాతం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం గణితం వంటి ఇతర విషయాలలో కూడా విద్యార్థుల ప్రతిభను పెంపొందించడంలో సహాయపడుతోందని అన్నారు. ఇప్పటికే విద్యార్థులకు ఒక గొప్ప నైపుణ్యాన్ని అందించామని, రాబోయే విద్యా సంవత్సరంలో 100 శాతం విద్యార్థులు వాక్యాలు చదవగలిగే లక్ష్యంతో ముందుకు సాగాలని అన్నారు. తదుపరి దశలో విద్యార్థుల పఠన వేగాన్ని పెంపొందించడం, అర్థ గ్రహణ నైపుణ్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. నిమిషానికి 30, 40, 50 పదాలు చదవగలిగే లక్ష్యాలను నిర్దేశించి పని చేయాలని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో ఈ కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేసి ఇంకా మెరుగైన ఫలితాలు సాధించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, సిబ్బంది, జిల్లా యంత్రాంగం అందరూ ఎంతో నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. గత ఆరు నెలల్లో 75 శాతం మేర పఠన సామర్థ్యంలో వృద్ధి సాధించడం విశేషమని పేర్కొన్నారు. ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం విద్యార్థుల పాఠన నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు.

Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,